ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 17-10.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రేపు రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ కోరుతూ వివిధ రాజకీయ పార్టీలు బీసీ బంద్ నిర్వహిస్తాయి.
2. సింగరేణి కార్మికులకు 400 కోట్ల రూపాయల మేరకు బోనస్ ఇవ్వనున్నట్లు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు ప్రకటించారు.
3. పత్తి రైతుల ప్రయోజనం కోసం, కపాస్ కిసాన్ యాప్ ను దేశ వ్యాప్తంగా తొమ్మిది భాషల్లో అందుబాటులోకి తెచ్చినట్లు బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.
4. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చెరువుల్లోకి చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించింది.

**SINGARENI:**

సింగరేణి కార్మికులకు 400 కోట్ల రూపాయల మేరకు బోనస్ ఇవ్వనున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు ప్రకటించారు . ఖమ్మం జిల్లాలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన... ఈ బోనస్ దీపావళి కానుక అని ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న విషయాన్ని ప్రతి ఫలిస్తోందని ఆయన అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ ప్రకటన పట్ల ఆనందం ప్రకటిస్తూ ఆయన సింగరేణి బొగ్గు కార్మికులు మన దేశ ఇంధన రంగానికి వెన్నెముకగా నిలిచారని అన్నారు.

**PTC/KMM**

**BHATTI:**

రేపు రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ కోరుతూ వివిధ రాజకీయ పార్టీలు బీసీ బంద్ నిర్వహిస్తాయి. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఈరోజు ఖమ్మం జిల్లాలో విలేకరుల

సమావేశంలో మాట్లాడుతూ ... 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న బీసీ బంద్ కార్యక్రమంలో అందరూ పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకుంటుందని భట్టి విక్రమార్క ఆరోపించారు. రాష్ట్రం నుంచి అఖిలపక్షంగా వచ్చి రాష్ట్రపతిని ప్రధానమంత్రిని కలుస్తామని పదే పదే లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినా కేంద్రం నుంచి అనుమతి రాలేదని ఆయన అన్నారు.

**PTC/KMM**

**DGP:**

రేపు తలపెట్టిన తెలంగాణ బంద్ శాంతియుతంగా పాటించాలని పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, బంద్ పేరిట ఎటువంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహించిన పోలీసులు కఠిన చర్య తీసుకుంటారని ఆయన హెచ్చరించారు. పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తుంటామని రాజకీయ పార్టీలు బంద్ సమయంలో బాధ్యతయుతంగా వ్యవహరించాలని డిజిపి సూచించారు.

PN

**COTTON:**

తెలంగాణలో పత్తి రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు పత్తి సాగును పటిష్టం చేసేందుకు కేంద్రం అనేక చర్యలు తీసుకుంటోందని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖలు, కాటన్ కార్పోరేషన్ కేంద్ర సంస్థలతో సమన్వయంతో పత్తి ఉత్పాదన పెంచేందుకు 600 కోట్ల రూపాయలతో ఒక కార్యక్రమం ప్రారంభించమని ఆయన చెప్పారు. కల్తీ పత్తి విత్తనాలను తయారు చేసే వాళ్లపై ఉక్కుపాదం మోపుతామని, అటువంటి వ్యాపారవేత్తలపై పీడీ యాక్టు పెట్టి జైల్లో పెడతామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి హెచ్చరించారు. పత్తి కొనుగోళ్లను సులభతరం చేసే విధంగా చర్యలు చేపట్టామని, జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీలు వేశామని, పత్తి రైతులు అవకతవకలపై ఫిర్యాదులు

చేయొచ్చని మంత్రి చెప్పారు. కొద్ది సేపటి క్రితం మంత్రి హైదరాబాద్ లో కాటన్ కార్పొరేషన్ అధికారులతో సమీక్షించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. . రాష్ట్రంలో పూర్తి స్థాయిలో పత్తిని కేంద్ర ప్రభుత్వ కాటన్ కార్పొరేషన్ స్వీకరిస్తుందని , రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రాష్ట్రంలో 22 లక్షల రైతులు 43.33 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారని చెప్పారు. పత్తి రైతుల ప్రయోజనం కోసం , కపాస్ కిసాన్ యాప్ ను దేశ వ్యాప్తంగా తొమ్మిది భాషల్లో అందుబాటులోకి తెచ్చినట్లు , దీపావళి తర్వాత ఈ యాప్ లో నమోదు చేసుకోవాలని మంత్రి కోరారు.

**PN**

**SURRENDER:**

మావోయిస్టు అగ్రనేత , పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ ఛత్తీస్ గఢ్ ముఖ్యమంత్రి సమక్షంలో పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే- 47 రైఫిళ్లు , 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు ఉన్నాయి. ప్రదాన జన జీవన స్రవంతిలోకి వచ్చిన మావుఇస్టలకు ఆదివాసి ప్రజలు పుష్ప గుచ్చలతో స్వగతం పలికారు. చత్తీస్ గడ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**MIDDAY**

**NOMINATION:**

జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు రాష్ట్ర మంత్రి ప్రభాకర్ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి మొదలైన వారు ఆయన వెంట ఉన్నారు.

**PN**

**PONGULETI:**

భూపాలన వ్యవస్థను మెరుగుపరచి రైతులకు పౌరులకు మెరుగైన సమర్థవంతమైన సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం త్వరలో ప్రతి మండలంలో లైసెన్స్ సర్వేయర్లను నియమిస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు . ఈ లైసెన్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం హైదరాబాద్ శిల్పక ళా వేదికలో జరిగే కార్యక్రమంలో పంపిణీ చేస్తారు. రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్ లోకేష్ కుమార్ , సర్వే కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ మంత్రి ... దీనివల్ల గ్రామ రెవెన్యూ వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని , గ్రామపాలన అధికారులను ఇప్పటికే నియమించాలని చెప్పారు. సర్వే శాఖకి మరింత చురుకైన పాత్ర కల్పిస్తారని , భూభారతి చట్టం కింద ల్యాండ్ సర్వే మ్యాప్ లను తప్పనిసరిగా సమర్పించే లాగా నిబంధనలు అమల్లో పెట్టడంతో సర్వే శాఖ మరింత క్రియాశీలకమైన పాత్ర పోషిస్తుందని అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

PN

**FISH:**

మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేసే ఎలక్షన్ తో తెలంగాణ ప్రభుత్వం ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించింది . రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర మత్స్య అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తో కలిసి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని సంగంబండ రిజర్వాయర్ లో చేప పిల్లలను విడిచిపెట్టడం ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం మునుపెన్నడూ లేని స్థాయిలో ఈ కార్యక్రమానికి 122 కోట్ల 22 లక్షల రూపాయలు కేటాయించింది. 100 శాతం సబ్సిడీతో దేశంలో మొదటిసారిగా ఈ విధమైన కార్యక్రమం అమలవుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా 46 వేల జలాశయాలు చెరువుల్లో 84 కోట్ల చేప పిల్లలను , 100 కోట్ల రొయ్యల పిల్లలను విడుదల చేస్తారు. దీనివల్ల నేరుగా ఐదు లక్షల మత్స్యకారుల కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని పరోక్షంగా మరో నాలుగు లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలగనుందని అధికారులు తెలియజేశారు.

**SOUNDBITE:**

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించిన రైతులకు 72 గంటల్లోగా బోనస్ తో సహా ధాన్యం చెల్లింపులు జరుగుతాయని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా , తిప్పర్తి మండలంలో పలు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... రైతులు చెల్లింపుల కోసం క్యాబినెట్ లో మాట్లాడి ఇప్పటికే 25 వేల కోట్లు సిద్ధం చేసి ఉంచామని , ఎవరికైనా డబ్బులు రావడం ఆలస్యమైతే వెంటనే తనకు ఫోన్ చేయాలని అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇస్తున్నందున రైతులు అందరూ సన్న బియ్యం పండించాలని కోరారు.

బైట్...... కోమటిరెడ్డి వెంకటరెడ్డి

పిటిసి, నల్గొండ

**SIRCILLA:**

సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసోసియేషన్)పై అందరికీ తప్పనిసరిగా అవగాహన ఉండాలని , రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో ఈనెల 13వ తేదీ నుంచి ఈరోజు వరకు అన్ని శాఖల ఉన్నతాధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆకాశవాణితో మాట్లాడుతూ...

(సౌండ్ బైట్ ... డాక్టర్ రజిత)

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**SOUNDBITE:**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం ద్వారా తను టీవీఎస్ జూపిటర్ ద్విచక్ర వాహనం కొనుగోలు చేశానని, 10 వేల రూపాయల లాభం వచ్చిందని , రాజన్న సిరిసిల్ల జిల్లా , వేములవాడ

తిప్పాపూర్ కు చెందిన లబ్ధిదారు సలిమేట వీరేంద్ర, సంతోషం వ్యక్తం చేశారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

**బైట్ ... సలిమేట వీరేంద్ర**

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**WEATHER:**

రానున్న ఐదు రోజుల్లో తెలంగాణలో అక్కడక్కడా ఉరుములతో కూడిన జల్లులు పడతాయి . ఈదురు గాలులు వీచవచ్చునని వాతావరణ శాఖ హెచ్చరించింది . తన రోజువారి వాతావరణ నివేదికలు తెలంగాణలో గత 24 గంటల్లో ఒకటి , రెండు చోట్ల వర్షం కురిసినట్లు వాతావరణ కేంద్రం తెలియచేసింది.

PN

**HYDRAA:**

హైదరాబాద్, అసిఫ్ నగర్ లోని కులుసుంపురలో ప్రభుత్వ భూములను హైడ్రా సంస్థ ఈరోజు తిరిగి స్వాధీనం చేసుకుంది. భూమి దురాక్రమణాలను తొలగించి హైడ్రా 110 కోట్ల రూపాయలు విలువ చేసే 1.3 ఎకరాల ప్రభుత్వ భూములను హైడ్రా తిరిగి స్వాధీనం చేసుకుంది . హైదరాబాద్ కలెక్టర్, హైడ్రాకమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు అధికారులు అశోక్ సింగ్ అనే వ్యక్తి నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించా రు. సర్వే నెంబర్ 50లో ఉన్న ఈ ప్రభుత్వ భూముల్లో అక్రమంగా అశోక్ సింగ్ షెడ్యూల్ నిర్మించి విగ్రహాల తయారీదారులకు అద్దెకి ఇచ్చినట్లు తెలుస్తోంది. హైడ్రా, రెవెన్యూ అధికారులు ఈ భూమిని తనిఖీ చేసి అది ప్రభుత్వ ఆస్తిగా ధ్రువీకరించారు . అంతకుముందు , అశోక్ సింగ్ చేసిన కేసులో సిటీ సివిల్ కోర్ట్ ఇది ప్రభుత్వ భూమి అని తీర్పు ఇచ్చింది. గతంలో అనేకసార్లు ఖాళీ చేయించేందుకు జరిపిన ప్రయత్నాలు అనంతరం కూడా అశోక్ సింగ్ భూమిని ఆక్రమించుకోవడమే కాక అధికారులపై దాడులు కూడా జరిపారు.

PN

**KTR:**

తెలంగాణ వైద్య పరికరాల పార్క్ లో ఏర్పాటు చేసిన కొత్త రసాయనిక పరిశోధన శాలను భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కే తారకరామారావు ఈరోజు ప్రారంభించారు . సంగారెడ్డి జిల్లా, సుల్తాన్పూర్ లోని మెడికల్ డివైసెస్ పార్కులో హూ వెల్ సంస్థ ఈ ల్యాబ్ ను ఏర్పాటు చేసింది . శాంతా బయోటిక్ మేనేజింగ్ డైరెక్టర్ వరప్రసాదరెడ్డి హూ వెల్ మేనేజింగ్ డైరెక్టర్ కంపెనీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వైద్య పరికరాల మార్కెట్ చేసిందని దిగుమతులపై ఆధారం తగ్గించి ఆరోగ్య సంరక్షణ సేవలను మరింత చౌకగా అందుబాటులోకి తెచ్చేందుకు ఈ పార్క్ ఏర్పాటు చేశామని కేటీఆర్ చెప్పారు.

PN



**BHATTI:** Deputy Chief Minister Bhatti Vikramarka accused the BJP government at the Centre of preventing the enactment of a law meant to provide 42 percent reservation to Backward Classes (BCs).Speaking to the media in Khammam today, Bhatti Vikramarka said the State government was committed to providing 42 percent reservation to BCs. Vikramarka stated that the government had repeatedly requested in writing to allow an all-party delegation to meet the President and Prime Minister on the issue, but there is no response. He appealed to all political parties and concerned organisations to support Telangana bandh tomorrow against the BJP attitude. He urged Union Ministers Kishan Reddy and Bandi Sanjay Kumar, along with BJP State president Ramachander Rao, to take the lead and secure appointments with the Prime Minister and President for the approval of the BC Bill. Chief Minister A Revanth Reddy and all political parties in the State were ready to go to Delhi if the BJP took the lead. PTC/KMM 13

**DGP:** Director-General of Police Shivadhar Reddy asked various political parties to observe Telangana bandh tomorrow peacefully. In a statement issued today, the DGP said that if any untoward incident or any other illegal activities were carried out in the name of bandh, the police will take strict action. He said that the police will monitor the situation constantly and added that political parties should act responsibly during bandh. PN 6